నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను గురువారం కలిసి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీశ్‌రావు – మియాపూర్, జనవరి 2

మాజీ డిప్యూటీ సీఎం మహమ్మూద్ అలీకి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ , తదితరులు – అల్లాపూర్,జనవరి 2

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ యాదవ్ , నాయకులు కలిదిండి రోజు, గోపరాజు శ్రీనివాస్‌రావు, శ్రీధర్, రమేశ్, శ్రీనివాస్ – మియాపూర్

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం – అల్లాపూర్

మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేన, సీవోలు మురళి, సురేశ్, ప్రసాద్, ఇందిర, తదితరులు – కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2



కూకట్‌పల్లిలో శ్రీ హరహర సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు మర్రి నర్సింగరావు, వెంగళ్‌రావు, వెంకటరమణశర్మ, ప్రభు, వశిష్ట, తదితరలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి , తదితరులు



కూకట్‌పల్లి జనసేన పార్టీ ఆఫీస్‌లో జరిగిన నూతన సంవత్సవ వేడుకల్లో ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, పార్టీ నేతలు, మహిళలు

ఈ రోడ్లకు దారేది..!

ఆక్రమణలు, వన్‌వేతో కేపీహెచ్‌బీ కాలనీ 5,6 రోడ్ల వాసుల ఇక్కట్లు..

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2 : కేపీహెచ్‌బీ కాలనీ 5, 6వ రోడ్లకు వెళ్లడానికి సరైన దారిలేక ఇబ్బందులు పడుతున్నామని, జాతీయ రహదారి నుంచి రోడ్డు సౌకర్యం కల్పించాలని కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్ – 1,2 ఫేజ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కోరుతున్నారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులకు వినతిపత్రాలు కూడా అందజేశారు. కేపీహెచ్‌బీ కాలనీ ఆవిర్భావంలో ముంబై జాతీయ రహదారి నుంచి వచ్చే వాహనాలు కాలనీ 1,2,3,4,5,6వ రోడ్లకు వెళ్లేందుకు ప్రత్యేక దారులు ఉండేవి. ఆ తర్వాత కాలనీ 5,6వ రోడ్లకు వెళ్లే రహదారిని చిరు వ్యాపారులు ఆక్రమించుకున్నారు. గతంలో కేపీహెచ్‌బీ 4వ రోడ్డులోని రెమెడీ వైద్యశాల నుంచి 5,6వ రోడ్లకు రాకపోకలు సాగించగా.. ఇటీవల ట్రాఫిక్ అధికారులు అక్కడ వన్‌వేను ఏర్పాటు చేస్తూ బారికేడ్స్ ఏర్పాటు చేశారు. దీంతో కాలనీలకు రాకపోకలు సాగించడం వీలులేకుండా పోయింది. ఈ బారికేడ్స్‌తో కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డు నుంచి మహారాష్ట్ర బ్యాంక్ చౌరస్తా , లేదా జేఎన్‌టీయూహెచ్ చౌరస్తా నుంచి హైటెక్‌సిటీ రోడ్డులోకి వెళ్లి తిరిగి... ఎంఆర్‌వో ఆఫీస్ రోడ్డు నుంచి కాలనీ 5,6 రోడ్లలోని ఇండ్లకు చేరుకోవాల్సి వస్తుందని స్థానికులు తెలిపారు. దీనివల్ల ఉదయం చిన్నారులను పాఠశాలలకు పంపాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, బస్సులు కూడా రావడం లేదని, వివిధ అవసరాల కోసం రోడ్డుపైకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేరే రోడ్ల నుంచి బస్సులు, ఆటోలు, అంబులెన్స్‌లు, కార్లు ఈ రోడ్లకు రావడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలనీ 5,6 రోడ్ల కు దారిసౌకర్యం కల్పించాలని అసోసియేషన్ నేతలు కోరుతున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ 4వ రోడ్డులో రెమెడీ వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్స్

క్యాలెండర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ డివిజన్, చింతల్ పద్మశాలి సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం పద్మానగర్ ఫేస్–2 రింగ్ రోడ్డులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కేఎం గౌరీశ్, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, మేడ్చల్ ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాలడుగు సత్యనారాయణ, పెద్ది మల్లేశం, వల్లకాటి రాజ్‌కుమార్, పెండ్యం లక్ష్మీ నర్సయ్య, భూలక్ష్మణ్, సిలివేరి సత్యనారాయణ, నక్క గణేశ్, కుమారస్వామి, వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్

చందానగర్ సర్కిల్ ఏఎంసీగా మహేందర్‌రెడ్డి

మియాపూర్ , జనవరి 2 : చందానగర్ సర్కిల్ ఏఎంసీగా మహేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. చాంద్రాయణగుట్ట సర్కిల్ నుంచి ఆయన చందానగర్‌కు బదిలీపై వచ్చారు. అంతకు పూర్వం కూకట్‌పల్లి ఏఎంసీగా మహేందర్‌రెడ్డి పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్లు వంద శాతం లక్ష్యం చేరుకోవడంలో పన్ను విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం ఉన్న సంక్షేమ ఫలాల కరపత్రాన్ని టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాశ్‌గౌడ్ నేతృత్వంలో తీసిన కరపత్రాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ విభాగం ప్రతినిధులు నల్ల సంజీవరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కందాడి సుదర్శన్‌రెడ్డి, సప్పిడి భాస్కర్, అయిల శ్రీధర్ గౌడ్, గోకర్ల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, జనవరి 2

గోవులను తరలిస్తున్న డీసీఎం డ్రైవర్‌పై దాడి : ఆరుగురిపై కేసు

ఘట్‌కేసర్, జనవరి 2: డీసీఎంలో గోవులను తరలిస్తున్న డ్రైవర్‌పై దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి నగరానికి డీసీఎంలో గోవులను తరలిస్తున్న విషయం తెలుసుకున్న ఘట్‌కేసర్‌కు చెందిన వినయ్ కృష్ణ యాదవ్, మేడిపల్లికి చెందిన పవన్ డీసీఎంను వెంబడిస్తూ వచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్దకు రాగానే డీసీఎంను ఆపేందుకు యత్నించగా ఆపకుండా తప్పించుకుని పారిపోయేందుకు యత్నించారు. దీంతో బైక్‌లు అడ్డుపెట్టి డీసీఎంను ఆపారు. డీసీఎంలో నుంచి బహదూర్‌పూర్‌కు చెందిన డ్రైవర్ మహమ్మద్ ఓమర్ ఖురేషీ(30)దిగి మాట్లాడుదామని చెబుతూనే వాహనాన్ని అక్కడి నుంచి పంపించాడు. దీంతో ఆగ్రహానికి గురైన వినయ్ కృష్ణ యాదవ్, పవన్ కల్యాణ్, వారి అనుచరులు కాళిసింగ్, దీపక్ సింగ్, కేదర్ సింగ్, పవన్‌రెడ్డి తో పాటు మరికొంత మంది మహ్మద్ ఓమర్‌పై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు.

టీజీ సెట్ సర్టిఫికెట్ల జారీ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: తెలంగాణ స్టేట్–స్టేట్‌లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ సెట్) సర్టిఫికెట్ల జారీని అధికారులు గురువారం ప్రారంభించారు. గతేడాది మేలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 10 నుంచి మూడు రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 16న విడుదల చేశారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం సర్టిఫికెట్ల జారీని మొదలుపెట్టారు. ఓయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, సెట్ మెంబర్ సెక్రెటరీ, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను జారీ చేశారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను సెట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒరిజినల్ అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌తో వచ్చి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఈ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల బీఈ (ఏఐసీటీఈ) కోర్సుల మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈనెల 6వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఎఫ్ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్ఏ ఫొటోగ్రఫీ, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ కోర్సుల మూడు, ఐదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

బీఈ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు..

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీలను గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి కాలనీలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. మరో 5 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. – కొండాపూర్

పొంచిఉన్న ప్రమాదం

అల్లాపూర్ డివిజన్, సఫ్దార్‌నగర్‌లో ఓ బహుళ అంతస్తుల నిర్మాణం జరుగుతున్నది. దీనికి ఆనుకుని విద్యుత్ స్తంభం ఉన్నది. అయితే.. భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా పనులు చేపడుతున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా విద్యుత్‌షాక్‌కు గురికాకతప్పదు. ఈ క్రమంలో గురువారం ఓ కార్మికుడు తీగలకు ఆనుకుని పని చేస్తున్నాడు. పనిచేస్తున్న క్రమంలో చేయి అటుఇటు తగిలిగే తమ పరిస్థితి ఏంటని కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేపడుతున్న నిర్మాణ దారుడిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – అల్లాపూర్, జనవరి 2

డీసీపై చర్యలు తీసుకోవాలి

ఉప్పల్, జనవరి 2: ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ మైదానంలో మద్యంతో కూడిన ప్రైవేట్ ఈవెంట్‌కు అనుమతి ఇచ్చిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ మైదానంలో ఇప్పటివరకు మద్యంతో కూడిన అనుమతులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తులకు అనుమతి ఇవ్వొద్దని కోరారు. మైదానంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ప్రొగ్రామ్స్‌కు మాత్రమే అనుమతి ఇవ్వాలన్నారు. ఇలాంటి సమస్యలకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 2: సనత్‌నగర్ నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేశామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల నిధులు వెచ్చించి అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సనత్‌నగర్ డివిజన్ మార్కెట్ రోడ్డులోని శ్రీనివాస్ భవన్ నుంచి హిందూ పబ్లిక్ స్కూల్ వరకు రూ.65లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తలసాని గురువారం శంకుస్థాపన చేశారు. దీర్ఘకాలంగా శిథిలావస్థలో ఉన్న శ్రీనివాస్ భవన్–హిందూ పబ్లిక్ స్కూల్ రోడ్డు నూతన రోడ్డు నిర్మాణ పనులకు అవసరమైన నిధులిచ్చి సహకరించిన ఎమ్మెల్యేకు రాజకీయాలకు అతీతంగా వివిధ పక్షాలకు చెందిన నాయకులు, కాలనీవాసులు శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే తలసానిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ పరిధిలో డ్రైనేజీ, మంచినీటి, విద్యుత్, రహదారుల వ్యవస్థలను ఆధునీకరించినట్లు వెల్లడించారు. ఇక్కడి సీసీరోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, పనుల్లో నాణ్యతా లోపాలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డితో పాటు జీహెచ్ఎంసీ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ వాసుదేవరెడ్డి, ఏఎంవోహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి, జలమండలి జీఎం హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నాలాలో పూడిక, వ్యర్థాలు తీయండి

నాలాను పరిశీలిస్తున్న శ్రవణ్, నాయకులు

మూసాపేట, జనవరి2: మూసాపేట డివిజన్, బబ్బుగూడ, అవంతీ నగర్ సమీపంలో ఉన్న నాలాలో పూడికను తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నదని, దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు గురువారం మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన.. ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. వెంటనే నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పు డు నాలాల్లో పేరుపోయిన వ్యర్థాలను తీయించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అధికారులు వెంటనే నాలాలో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను తీసివేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, తిరుపతి, బోడ శ్రీనివాస్, మాజిద్, సుందర్, శ్రవణ్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 2 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి.(కేజీ–రూపాయలలో....)

టమాట కిలో రూ. 11, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 23, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజి 13, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 25, దొండ 45, చిక్కుడు 40, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 35, క్యాప్సికం 47, ఆలుగడ్డ 26, కీరా 15, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 39, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 10 నుంచి 12, పచ్చి బఠానీ 60, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 100, వెల్లుల్లి 360, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

వృద్ధుడు అదృశ్యం

మొగిలి(ఫైల్)

జగద్గిరిగుట్ట, జనవరి 2 : ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు .. భూదేవిహిల్స్‌లో నివాసముండే రామారావు ప్రైవేటు ఉద్యోగి. ములుగుజిల్లా గోవిందరావుపేటలో ఉండే అతని తండ్రి గుండు మొగిలి(75) మూడురోజుల క్రితం ఇక్కడికి వచ్చాడు. మతిమరపు సమస్య ఉన్న మొగిలి గురువారం ఇంటినుంచి బటయకు వెళ్లి తిరగిరాలేదు. స్థానికంగా గాలించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

IN THE COURT OF THE HON'BLE III ADDLDISTRICT AND SESSIONS JUDGE CUM PRINCIPAL FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DIST., CITY CIVIL COURT AT : KUKATPALLY.
M.V.O.P.No. 13 OF 2021
Between:
Kesari Sarita and Others. ...Petitioner
AND
Rivigo Services (P) Ltd. and Others. ...Respondents
To
1.B.Sanjeev Kumar, S/o. Edukondalu, Occ: Driver, R/o. Plot No. 42, Vijetha Green, Nijampet Road, Kukatpally, Hyderabad (Driver of Innova). ...Respondents 5
Please take notice that the above named petitioners filed Original Petition against you and others for claiming compensation U/S. 166 of M.V. Act. The said matter is posted for your appearance and counter on 16-01-2025 at 10.30 a.m. either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
P.SRINIVAS, Advocate
Flat No. 502, Jasmine Block, Nagarjuna Dream Land, Kompally, Medchal-Malkajgiri, Hyderabad, **9246373440.**